

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 287 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 14, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# రాజకీయాలను చూస్తే రోతపుడుతోంది





రాజకీయపదవులు రాక్షసులను తలపిస్తుంది

అధికారం అడ్డం పెట్టుకొని ఎంతకాలం రుబాబు చేస్తారు

ప్రజల బాగోగులు చూడాల్సిన నాయకులు పంతాలకు పోతున్నారు

రాజకీయం అంటే లగ్జరీ జీవితమా... ప్రజాసేవకు దాసోహమా..

రాజకీయాల్లో మాట తప్పుతున్న నాయకులు రాజకీయ సన్యాసం పుచ్చుకోవాలి

అధికారం ఉన్నప్పుడే దోచుకోవాలా..!

పగలకు... ప్రతీకారాలకు... ప్రతిరూపం పాలిటిక్స్

చెప్పిందేంటి చేస్తుందేంటి సోయి తప్పింది మెదడు దొబ్బింది

సంచుల ముఠాల సంబరాల్లో సన్యాసుల కన్నా అధ్వానంగా తయారవుతున్నారు

పైసా ప్రాణం ఖరీదు కన్నా విలువైనదేమి కాదు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్, (జై భీమ్ డెస్క్)

ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగాలంటే పైస సంపాదకులై ఉండాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు.పేద ప్రజలను దోచుకోవాలి విచ్చలవిడిగా సంపాదించాలి సంపాదించిన పైసను తిరిగి ఎన్నికల్లో ఖర్చు చేయాలి ఇది నేటి దినాల్లో కొనసాగుతున్న రాజకీయమని అన్నారు.సీట్లను అమ్ముకోవడం రాజకీయ పార్టీల వంతైతే ప్రజలను నమ్మించి మోసగించి ప్రత్యక్ష రాజకీయాల్లో గెలుపొందడం నాయకుల వంతుగా మారిపోయిందన్నారు.గెలుపొందిన నాయకులు ప్రజల కోసం ఏమైనా పని చేస్తారా అని ఆశిస్తే పని తక్కువ రుబాబెక్కువ పనిచేస్తున్నట్టు నటించి ఎన్నికలలో ఖర్చు చేసిన పైసలకు 1000 రేట్లు? సంపాదిస్తే తప్ప మనశ్శాంతి లేకుండా పోతుందనే దురాలోచనను మనసులో పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారన్నారు.ఒక చిన్న జిల్లాను నడిపించాలంటేనే ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను నియమించే ప్రభుత్వాలు రాష్ట్రాన్ని దేశాన్ని పాలించేవాడికి ఆ ఐఏఎస్ ఐపీఎస్ స్థాయి అవసరం లేదా??? అని సూటిగా నిలదీశారు. అలాంటి రాజకీయ పీఠాలపై రౌడీలు దొంగతనాలు చేసేవారు మానభంగాలు చేసేవారు కులమత విద్వేషాలను రెచ్చగొట్టే వాళ్ళు అల్లర్లు సృష్టించే వాళ్ళు కూర్చోవడం ఎంతవరకు సబబో???మేధావులు ఆలోచించాలన్నారు. రాజకీయ సమస్యలు తలెత్తడం అనేది రాజకీయ నాయకులు సంపాదిస్తున్న వాటలలో భేదాభిప్రాయాలు రావడమే ప్రధాన కారణమన్నారు.ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నోళ్లు వివిధ

- మిగతా 2లో..



## కృష్ణా జల్లాలో నీటి వాటాలో ఒక చుక్క నీరును వదులుకునేదిలేదు

సీ.ఎం రేవంత్ రెడ్డి

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్? ఇంజనీరింగ్? అధికారులను అప్రమత్తం చేశారు.కృష్ణా నదిలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడా వదులుకునేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ.ఎం.సీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సిఉంది. తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్? కుమార్? రెడ్డి ఢిల్లీకి వెళ్లి స్వయంగా ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా

- మిగతా 2లో..



## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

యువత ఇందులో భాగస్వామ్యం కావాలి

మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు

ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

2

## జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు

22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల

భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందన్న ప్రధాని మోడీ

2

## శంషాబాద్‌లో 500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా

ప్రహరీతో పాటు లోపల వేసిన షెడ్డుల తొలగింపు

12 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్

ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు




జై భీమ్ న్యూస్ హైదరాబాద్

ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా పని చేస్తోంది. ఈ బాధ్యతను హైడ్రాకు అప్పగించిన ప్రభుత్వం, నగరంతో పాటు చుట్టుపక్కల ప్రభుత్వ భూముల కోసం జల్లెడ పడుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే వందలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్న హైడ్రా తాజాగా రంగారెడ్డి జిల్లా

- మిగతా 2లో..

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# రాజకీయాలను చూస్తే రోతపడుతుంది

మొదటి పేజీ తరువాయి

రాజకీయ పార్టీలకు చెందిన ప్రజలను వేరుచేసి బేరీజు వేస్తూ మన పార్టీకి చెందిన వాడు కాదని విపరీతమైన కక్షలు కడుతూ పగలు పెంచుకొని వేధిస్తున్నప్పుడు పక్క పార్టీలకు చెందిన నాయకులను సిగ్గు శరం లేకుండా అధికార పార్టీలలోనికి చేర్చుకోవడం రాజకీయ వ్యభిచారం కాదని సూటిగా ప్రశ్నించారు.తప్పు ఎవడు చేసినా తప్పేనని ఒక్కసారి రాజకీయ జీవితంలో ఒక పార్టీని ఎంచుకున్నామంటే ప్రాణం పోయేంతవరకు అదే పార్టీలో కొనసాగాలి గాని రోజుకో పార్టీ మారుస్తూ? గంటకోక దుర్బుద్ధి మనసుతో రాజకీయాలు చేస్తామంటే అలాంటి రాజకీయ నాయకులను చూస్తుంటే ప్రజలకు రోత పుడుతుందన్నారు.రాజకీయ అధికార పదవుల్లో ఉన్న వ్యక్తులకు కండ్లు నెత్తిన కెక్కడంతో సామాన్య ప్రజలను పట్టించుకోకుండా కలుసుకోకుండా వాళ్ళ బాగోగులు చూడకుండా ఏం చక్కగా ఎంజాయ్ గా తిరగడాన్ని రాజకీయ మోసం అంటారన్నారు. అలాంటప్పుడు నిండు అసెంబ్లీలలో భగవంతుని సాక్షిగా, మనస్సాక్షిగా ఎందుకు బూటకపు ప్రమాణాలు చేయాలన్నారు.రాజకీయాలు చేసేవానికి విద్యా అర్హతలు వ్యక్తిగత అర్హతలు ప్రజాసేవరాతలు ఉండోద్దా అంటూ తీవ్రంగా విమర్శించారు.మోస్ట్ క్రిమినల్స్ అందరూ మోస్ట్ రాజకీయ నాయకులుగా చలామణి అవుతూ ఉన్నతస్థాయి అధికారులైన ఐఏఎస్ ఐపీఎస్ అధికారులను సునాయాసంగా శాసిస్తున్నారన్నారు.ఒక పార్టీని మరో పార్టోడు తిట్టడం అవతల పార్టీని ఇవతల పార్టీ వాడు తిట్టడం మినహాయిస్తే రాజకీయాల్లో ప్రజలకు ఒరగబెట్టింది ఎందన్నారు.అడ్డదారిలో అక్రమంగా గెలిచి ప్రజలు మాకు ఓట్లేశారు మమ్మల్ని బలపరిచారు మాకు ప్రభుత్వాన్ని అంటగట్టారు అని నంగనాచీ సాకులు చెప్పుకునే పాలకులు దేశాన్ని రాష్ట్రాలను పాలిస్తున్నంత కాలం ప్రజల బ్రతుకులు మారవన్నారు. ఏ రాష్ట్రంలో చూసిన మేధావులంతా ఏకమై ప్రజల్లో చైతన్యం రావాలి ప్రజల్లో మార్పు రావాలి అని హితబోధకు సంబంధించిన సూక్తులను ప్రచారం చేస్తున్నారే తప్ప మరి అలాంటి మేధావులు ఎందుకు అమ్ముడుపోతున్నారో ఆత్మ సాక్షికి ఎందుకు పరీక్ష పెట్టుకుంటలేరన్నారు.ఒక మేధావి అనేవాడు అమ్ముడుపోతే సమాజానికి ప్రజలకు ఎంతటి ద్రోహం చేసిన వాడు అవుతాడో అలాంటి వాళ్లు ఎందుకు పసిగట్టలేకపోతున్నారన్నారు. కలుషితమైన డ్రైనేజ్ మురికి కాలువలతో సమానమైన మనస్తత్వం కలిగిన వ్యక్తులు వాళ్ల వాళ్ల అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు రాజకీయాలను రాజకీయ పదవులను రాజకీయ పార్టీల మార్పులను తాకట్టు పెట్టుకుంటూ జీవిస్తున్నప్పుడు మేధావుల మెదడు ఎటువైపు ప్రశ్నిస్తుందన్నారు.ఓటమిపాలైనోన్ని ఏరికోరి వేధిస్తే రేపటి దినాన వాడధికారంలోనికి వచ్చినప్పుడు తొక్కి పాతరేస్తాడన్న సంగతిని ఎందుకు మరిచిపోతున్నారన్నారు.దేశ రాజకీయాల్లో సంభవించిన దుర్మార్గపు విద్వేషాలను ప్రజలు ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటున్నారన్నారు. సమర్థవంతమైన నాయకులని ఎన్నుకున్నారని గర్వపడుతూ ప్రజలను ప్రలోభ పడుతున్న నాయకులు సమయస్ఫూర్తికి సమయం ఇవ్వకుండా విచ్చలవిడిగా ప్రజలను బూటు కాళ్లతోతన్నే విదంగా మేమే గొప్పవాళ్ళమని మాదే అధికారమని మేమెలా జీవిస్తే ప్రజలు కూడా అలాగే జీవించాలని ప్రజలపై బలవంతపు ఒత్తిలను ప్రయోగిస్తున్న రాజకీయ నాయకులారా రాత్రి వేళల్లో ఒంటరిగా నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారి నేపాల్ దేశ పరిస్థితులను గట్టిగా జ్ఞాపకం చేసుకోండి అని సూటిగా చెప్పారు.భారతదేశ ప్రజలు అసమర్థులు చేతకానివారు పరిణితి చెందలేని వారు జాడ లేని వారు జావచ్చిన వారు అనుకొని పవిత్రమైన భారతదేశాన్ని దోపిడి రాజ్యాంగ దౌర్జన్యం దేశంగా ప్రజలకు ప్రజలే చావబాదుకునే పరిపాలనను చేస్తున్నారు తస్మాత్ జాగ్రత్తంటూ హెచ్చరించారు. చినిగిపోయిన అంగైనా తొడుక్కొని మంచి పుస్తకం కొనుక్కోవాలి అనే సూక్తి రాజకీయ నాయకుల ఒంటికి ఎందుకు ఇముడడం లేదో ఒక్క పూట నడవడి కోసం లక్షల రూపాయల దుస్తులు వేల రూపాయల పాదరక్షలు ధరించే రాజకీయ నాయకులు వాళ్ల బుద్ధి మార్చుకోవాలన్నారు.రాజకీయాల్లో ప్రజలకు హామీ ఇచ్చి మోసం చేస్తున్న ప్రతి నాయకులు బురదలో పొరుతున్న పందితో సమానమన్నారు.ప్రజలకు మేలు చేయలేని నాయకులు ప్రభుత్వం కొనసాగిస్తున్నారని ప్రజల మనసును పక్కదారి పట్టించడం కోసం కాల పరిమితులకు అనుగుణంగా జరుగుతున్న విద్వాంసాలను పసిగట్టాల్సిన వాళ్ళు సంబంధంలేని కార్యక్రమాలను తెరపైకి తీసుకొస్తూ ప్రజలపై రుద్దుతూ ప్రస్తుతకాలంలో ప్రజలకు ఉన్న కష్టాలను సమాజంలో జరుగుతున్న విద్వాంసాలను పక్కనపెట్టి నేటి రాజకీయ మార్పులకు రాజకీయ కార్యక్రమాలకు రంగులు పూస్తూ ప్రజల జీవితాలతో చెలగాటలాడుతున్నారన్నారు.ప్రజలకు ఏమి అవసరమో ప్రజలకు ఏమి ప్రయోజనమో ఏంచేస్తే మేలు జరుగుతుందో పసిగట్టలేని రాజకీయ నాయకులు నేటి పాలకులుగా ఉంటున్నందుకు సిగ్గుతో తల దించుకోవాలన్నారు.కొంతమంది నాయకులైతే బూటకపు సామ్రాజ్యాలను స్థాపిస్తూ దేశపాలనలకు దిక్సూచిలాంటి వాళ్లమని అమ్ముడుపోతున్న మీడియాలతో అంగరంగ వైభవంగా ప్రచారాలు చేయించుకుంటున్నారన్నారు. ప్రజలకు చేస్తున్న సేవ సమాజానికి దోహదపడుతున్న తీరు నిజాయితీతో కూడుకున్నదైతే అలాంటి రాజకీయ నాయకుల చరిష్మా చెరిగిపోలేదనేది మర్చిపోవద్దన్నారు.నామమాత్ర రాజకీయాలతో దేశాన్ని దోచుకుంటామంటే ఎంతకాలం ప్రజలు భరించుకుంటూ ఉంటారన్నారు.ప్రభుత్వ వ్యవస్థలు అప్పుల్లో కూరుకు పోతున్నాయని ప్రైవేట్ పరం చేస్తే ప్రైవేటుపరంతో అందలమెక్కిన వ్యాపారస్తులు ప్రభుత్వ కార్యాలయాలను డ్యూటీ చేసి వేల కోట్లు లక్షల కోట్లు ఆస్తులను సంపాదించుకొని అలాంటి వాళ్ల కోసం ఆర్థికంగా నష్టపోయారని లక్షల కోట్ల రూపాయల రుణాలను ప్రభుత్వాలు మాఫీ చేస్తుండడం ఎంతటి సిగ్గు కరమో భారతదేశం మేధావులారా కళ్ళు తెరిచి ఆలోచించండన్నారు.ప్రైవేట్ వ్యాపారాలకు ప్రైవేట్ వ్యాపారస్తులకు మాఫీ చేస్తున్న బ్యాంకుల రుణాలతోనే ప్రభుత్వ వ్యవస్థలను బాగు చేసుకుంటే దేశానికి రాష్ట్రాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన హాయంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మించి పేద విద్యార్థులు వైద్యులు కావాలని తన తండ్రి చిరకాల కోరికను నెరవేర్చి ఆదర్శంగా నిలవడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా 32వేల ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది పేద విద్యార్థుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వైఎస్ఆర్సిపి ముద్రను నిండుగా నింపారన్నారు.ఒక రాజకీయ నాయకుని జీవితంలో ఒడిదొడుకులు,రాజకీయ తప్పులు,రాజకీయపరంగా కేసులు, రాజకీయ ఎత్తుపల్లాలు, రాజకీయ అవమానాలు, రాజకీయపు ఆడంబరాలు రాజకీయ అద్భుతాలు, రాజకీయపు ఆటంకాలు,రాజకీయపరంగా మోసపోవడాలు ఎన్నైనా జరిగి ఉండవచ్చు,అనుభవించి ఉండవచ్చు గాని అంతిమంగా ఒక నాయకుని వల్ల ఎంత జనాభాకు లబ్ధి చేకూర్చబడిందో ఎంతమంది ప్రజలకు మేలు చేకూర్చబడిందో నిర్ణయించేది మాత్రం మొదటగా కాలం రెండవది సమాజం మూడవది ప్రజలేనన్నారు.రాజకీయంలో చేసిన మంచి రాజ్యాలు మారిన రాజకీయ తలరాతలు మారిన ఎప్పుడూ మారదన్నారు.అధికారం ఎవనికి సొంతం కాదు, సొత్తు కాదని గమనించి గతంలో భారతదేశాన్ని పాలించిన నాయకులలో ప్రపంచ స్థాయి పరిజ్ఞానం కలిగిన మేధావులు మొదలుకొని దేశానికి దేశ ప్రజలకు అండగా నిలిస్తే నీటి నాయకుల పాలన ప్రపంచాన్ని నాశనం చేయగల దుర్మార్గపు నకిలీ నాయకులు దేశ, రాష్ట్రాలను,పాలిస్తున్నట్లుగా ఉందన్నారు.

# కృష్ణా జల్లాలో నీటి వాటాలో ఒక చుక్క నీరును వదులుకునేదిలేదు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై ఇంటిగ్రేటేడ్? కమాండ్ కంట్రోల్ సెంటర్? (ఐసీసీసీ) లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో (కృష్ణ వాటర్) తెలంగాణకు జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్? ముందు ఉంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీ.వోలు, మెమోలు, డాక్యుమెంట్లు అన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్?కు అందించాలని సూచించారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఆంధ్రప్రదేశ్ కు 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. గత ప్రభుత్వం 299 టీఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్? ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీ.ఎం కి వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణా నదిపై తలపెట్టిన పాలమూరు - రంగారెడ్డి నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్?లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని అన్యాయం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ.ఎం.సీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏ.పీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్? ముందుకు తీసుకురావాలని సీ.ఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్? స్కీమ్? ద్వారా రోజుకు పది టీఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థ్యం పెంచుకోవటంతో పాటు పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏ.పీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్?కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏ.పీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్? ఎదుట వాదనలుగా వినిపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్?నగర్?, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరఫున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశం చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఇరిగేషన్? శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ సీ.ఎస్ వైద్యనాథన్ , సెంట్రల్ వాటర్ కమిషన్ (సి.డబ్యూ. సి) మాజీ చైర్మన్ కుష్వీందర్ వోహ్రా , నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ తో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఔషధాల ధరలు తగ్గింపు

**క్యాన్సర్ మందుల ధరలు తగ్గుదలతో ఊరట**

**కార్లు, బైకుల ధరలు కూడా తగ్గిస్తూ ప్రకటనలు**

**22 తరవాత సిమెంట్,నిర్మాణ సామాగ్రి ధరలు తగ్గుదల**

**భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్దిని సాధించిందన్న ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

తమ ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సవరణలతో క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల మందుల ధరలు తగ్గుతాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కార్లు, బైక్‌లను తయారుచేసే అనేక కంపెనీలు ఇప్పటికే ధరలను తగ్గించాయని.. సెప్టెంబర్ 22 తర్వాత సిమెంట్ నిర్మాణ సామగ్రి కూడా చౌకగా మారతాయని ప్రధాని తెలిపారు. వివిధ హోటళ్లపై జీఎస్టీని 5 శాతం తగ్గించడం వల్ల పర్యాటకులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఈవిధంగా దేశంలోని అనేక కుటుంబాలపై భారం తగ్గించామంటూ వ్యాఖ్యానించారు. 2025-26 మొదటి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధిని సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థికవ్యవస్థగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశం చేసే ఎగుమతుల్లో వృద్ధిని సాధించగలిగామన్నారు. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించారని ప్రధాని మండిపడ్డారు. 2014కి ముందు టూత్‌పేస్ట్, సబ్బు, నూనె వంటి రోజువారీ నిత్యావసర వస్తువులకు కూడా 27 శాతం పన్ను విధించేవారు. నేడు వీటిపై కేవలం 5శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుంది. కాంగ్రెస్ హయాంలో ఔషధాలు, బీమాపై అధిక పన్నులు విధించడం వల్ల సాధారణ కుటుంబాలకు ఆరోగ్య సంరక్షణ చాలా ఖరీదైనదిగా మారిందని అన్నారు. మన ఆర్థికవ్యవస్థ తయారీ రంగం వృద్ధి మన జాతీయ భద్రతకు చాలా ముఖ్యమైనదన్నారు. ప్రజల సాధికారత ద్వారానే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంద న్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో.. ఉగ్రవాదాన్ని పెంచి, పోషిస్తున్న వారికి భారత సైన్యం ఎలా బుద్ధి చెప్పిందో ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాని మోదీ అన్నారు. మన సాయుధ దళాలు చూపిన తెగువకు దేశం మొత్తం గర్వపడిందన్నారు. ఈ ఆపరేషన్‌లో స్వదేశీ ఆయుధాలే మన దేశాన్ని రక్షించడంలో ముఖ్య పాత్ర పోషించాయన్నారు. మణిపుర్‌లో జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి ఆ రాష్ట్రంలో నేడు పర్యటించనున్నారు. దీనికి ముందు మిజోరంలో పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. బైరాబి-సైరాంగ్ రైల్వేలైన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మిజోరం నుంచి చురాచంద్‌పుర్ చేరుకుంటారు.

## శంషాబాద్‌లో 500 కోట్ల విలువైన 12 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా

మొదటి పేజీ తరువాయి



శంషాబాద్ మండలంలో 500 కోట్ల రూపాయల విలువైన 12 ఎకరాల భూమిని శనివారం స్వాధీనం చేసుకుంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శాతంరాయ్ గ్రామంలోని సర్వే నంబర్ 17 లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించింది. చుట్టూ నిర్మించిన ప్రహరీని, లోపల ఉన్న షెడ్డులను తొలగించింది.

**12 ఎకరాల భూమి స్వాధీనం..**

ఈ భూమిని రాష్ట ప్రభుత్తం 2011 లో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ భూమి తమదంటూ స్థానికంగా నాయకులుగా చెలామణి అవుతున్న ఓ నాయకుడితో పాటు అనీష్ కన్స్ట్రక్షన్స్ అనే సంస్థ క్లెయిమ్ చేస్తోంది. ఈ మేరకు అక్కడ అనీష్ కన్స్ట్రక్షన్ సంస్థ బోర్డులు పెట్టింది. కబ్జాదారులు నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నించడం తో స్థానికులు హైడ్రాకు ఫోటోలను పంపించారు. రాళ్ళు రప్పలతో వ్యవసాయ వినియోగానికి అవకాశం లేని ఈ ప్రభుత్వ భూమిలో వ్యవసాయం చేస్తున్నామంటూ.. అసఫ్ జాహీ పైగా కుటుంబ వారసుల నుంచి కొన్నామంటూ కబ్జాదారులు చెబుతున్నారు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారులు కూడా యిదే సమయంలో హైడ్రాకు ఫిర్యాదు చేసారు. యిలా స్థానికులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు వారు యిచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. స్థానిక రెవెన్యూ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించింది.

**శంషాబాద్ మండలంలో పైగా భూములు లేవు..**

శంషాబాద్ పరిధిలో పైగా కుటుంబాలకు చెందిన భూములు లేవని రెవెన్యూ అధికారులు ధ్రువీకరించారు. వేరే చోట ఉన్న ఆ భూముల రికార్డులను యిక్కడ చూపించి కబ్జాలకు పాల్పడినట్టు పేర్కొన్నారు. అనీష్ కన్స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన శ్రీపాద దేశ్ పాండే పలు భూముల వివాదాల్లో ఉన్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. ఈ అంశాలన్నింటినీ పరిశీలించాక... శంషాబాద్ మండలం శాతం రాయ్ గ్రామంలో ఉన్న 12 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న తర్వాత.. ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఈ 12 ఎకరాలలో ఒక ఎకరం పరిధిలో వున్న కొన్ని నివాసాలు, ఒక దేవాలయం, మసీదును కాపాడుతూనే మిగతా భూమికి కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ భూమిని పరిరక్షిస్తున్నట్టు హైడ్రా బోర్డు పెట్టింది.

## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

**యువత ఇందులో భాగస్వామ్యం కావాలి**

**మిజోరంలో రూ.9వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు**

**ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ**



**గ్యాంగ్‌టక్,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.



## సంపాదకీయం

# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరఫున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్దం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

## తెలంగాణ ఆకాంక్షను చాటిన సకలజనుల సమ్మె

**హైదరాబాద్,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోద్ధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపుతో యావత్ తెలంగాణ సమాజం ఒక్కటైందని చెప్పారు. సబ్బండ వర్గాలు ఏకమై 42 రోజులపాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేశారన్నారు. ఔర్ ఏక్ ధక్కా..తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారని గుర్తుచేశారు. సకల జనుల సమ్మెకు శనివారంతో 14 ఏండ్లు పూర్తయిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ఎంత బలంగా ఉందో చాటి చెప్పిన మహోద్ధృత ఉద్యమ రూపం సకల జనుల సమ్మె. సబ్బండ వర్గాల ప్రజలు ఏకమై, 42 రోజుల పాటు- శాంతియుతంగా నిరసన తెలిపి, తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె. సెప్టెంబర్ 12, 2011 రోజున కరీంనగర్ జనగర్జనలో ఉద్యమ సారథి కేసీఆర్ పిలుపు మేరకు యావత్ తెలంగాణ సమాజం ఒక్కటయ్యింది. సమ్మెలో స్వచ్ఛంధంగా భాగస్వాములయ్యి, ఔర్ ఏక్ ధక్కా.. తెలంగాణ పక్కా అని దిక్కులు పిక్కటిల్లెలా తెలంగాణ ప్రజలు నినదించారు. నిర్బంధాలను ఛేదించి, ఆంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

**జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి**
**ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి**

**వాషింగ్టన్,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్):**

రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు-బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు రష్యా (షశ)పై ఒత్తిడి తేవడమే సరైన మార్గమని అమెరికా భావిస్తోంది. అందులో భాగంగా ఆ దేశం నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలను లక్ష్యంగా చేసుకోవాలని చూస్తోంది. ఈక్రమంలో ఈయూ, జీ7 దేశాలు భారత్, చైనాలపై టారిఫ్‌లు విధించాలని ట్రంప్ పాలకవర్గం ప్రతిపాదనలు చేసింది. ఇందుకు జీ7 సభ్య దేశాలు కూడా సానుకూలంగా స్పందించినట్లు- తెలుస్తోంది. ఇప్పటికే.. భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని అక్కడ ప్రస్తావించారు. ఈసందర్భంగా యుద్ధం ముగింపునకు కట్టుబడి ఉన్నామంటూ జీ7 సభ్యదేశాలు అమెరికాకు హామీ ఇచ్చాయి. దీంతో భారత్, చైనాలపై సుంకాల విధింపునకు ఆయా దేశాలు కూడా సిద్ధమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. కాగా.. రష్యాపై ఒత్తిడి తెచ్చేందుకు ఇంతకుముందు ఐరోపా సమాఖ్య దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈవిషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జీ7 దేశాల ముందుపెట్టడం గమనార్హం.

## రేణు అగర్వాల్ హత్య కేసులో పురోగతి

**ఇద్దను నిందితులను పట్టుకున్న పోలీసులు**
**పనికి పెట్టుకునే ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కమిషనర్**

**హైదరాబాద్,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్):**

నగరంలో సంచలనం సృష్టించిన కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు- పోలీసులు తెలిపారు. నిందితులను రాంచీలో పట్టుకున్నట్లు- వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి మీడియాకు వివరించారు. హత్య అనంతరం నిందితులు క్యాబ్‌లో రాంచీకి పరారైనట్లు చెప్పారు. హఫీజ్‌పేట నుంచి సికింద్రాబాద్ వెళ్లి అక్కడి నుంచి రైలులో రాంచీకి వెళ్దామనుకున్నారనీ.. అయితే అక్కడ పోలీసుల కదిలికలు చూసి క్యాబ్ తీసుకుని పరారయ్యారని వివరించారు. ఈ హత్యక్రమంలో సిపి పలు సూచనలు చేశారు. ఇంట్లో ఎవరినైనా ఇంట్లో పనికి పెట్టుకునే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి నేపథ్యం గురించి ఆరా తీయాలని పేర్కొన్నారు. మొత్తం 7 తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారని చెప్పారు. రోల్డ్ గోల్డ్ నగలు చూసి ఇంట్లో భారీగా బంగారం ఉందని నిందితులు భావించారని తెలిపారు. కూకట్‌పల్లిలో రేణు అగర్వాల్ దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో వంట మనిషిగా పనిచేస్తున్న యువకుడు.. మరొకరు కలిసి ఆమెను చేతులు, కాళ్లు తాళ్లతో కట్టేసి.. చిత్రహింసలు పెడుతూ.. తలపై కుక్కర్‌తో కొట్టి హత్య చేశారు. నగదు, బంగారం దోచుకెళ్లారు. హత్య చేశాక.. అదే ఇంట్లో తాపీగా స్నానం చేసి.. యజమానికి చెందిన ద్విచక్ర వాహనంపైనే పరారయ్యారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో బుధవారం సాయంత్రం ఈ దారుణం చోటుచేసుకుంది. దీనిని సవాల్‌గా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకున్నారు.

## నగరంలో పలుచోట్ల వర్షం

**హైదరాబాద్,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు- పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ.. జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతున్నాయి. నగరంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

**సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి**
**సుప్రీం ధర్మాసనం సూచన**

**న్యూఢిల్లీ,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు- చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

## కింది రాష్ట్రాలకే మిగులు జలాల హక్కు

**విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు**

**గుంటూరు,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్):**

మిగులు జలాలలను కింది రాష్ట్రాలు ఉపయోగించుకునే హక్కు ఉందని విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. గోదావరి మిగులు జలాలను ఉపయోగించుకునే హక్కు ముమ్మాటికీ ఏపికి ఉందన్నారు. ఉమ్మడి ఏపీలో కోస్తాంధ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన అన్నారు. గుంటూరు బాలానంద కేంద్రంలో ఆలోచనపరుల వేదిక ఆధ్వర్యంలో 'నదీ జలాల హక్కుల పరిరక్షణ, నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం'పై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ కేంద్రీకృతంగా అభివృద్ధి కోసం నిధులు ఖర్చు చేశారన్నారు. గత 40 ఏళ్లలో ఒక్క భారీ సాగునీటి ప్రాజెక్టు కూడా కోస్తాంధ్రకు రాలేదని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం దశాబ్దాలుగా జరుగుతూనే ఉందని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్లు, నిర్మాణం అంతా రైతుల అవసరాల కోసమే జరగాలని చెప్పారు. మిగులు జలాలు వాడుకునే హక్కు చివరి రాష్ట్రం ఏపీకి ఉంది. ఒక బేసిన్‌నుంచి మరో బేసిన్‌కు నీరు తరలించుకోవచ్చు.ఈ విషయాలు బచావత్ ట్రైబ్యునల్ గతంలో స్పష్టం చేసింది. కానీ తెలంగాణ అనవసర రాద్ధాంతం చేసి మిగులు జలాలపై అసత్య ప్రచారం చేస్తోంది. దీన్ని సాకుగా చూపి తెలంగాణ అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఏబీ వెంకటేశ్వరరావు అన్నారు. కింద సముద్రంలోకి పోతున్న జలాలపై పేచీ పెట్టడం సరికాదన్నారు. బనకచర్ల పేరుతో ఇటీవల చంద్రబాబునాయుడు కొత్త ప్రతిపాదన తేగా తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో ఇప్పుడు దీనిని బలంగా ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఈ ప్రతిపాదనలపై వివిధ వేదికల ద్వారా ప్రచారం చేయిస్తున్నట్లు అర్థం అవుతోంది.

## బి ఫార్మసి విద్యార్థి మైథిలిప్రియ దారుణ హత్య

**రూమ్‌కు పిలిచి కత్తితో పొడిచిన స్నేహితుడు నిఖిల్**

**నెల్లూరు,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

నెల్లూరులో అమానుష ఘటన చోటుచేసుకుంది. కరెంట్ ఆఫీసు సెంటర్ వద్ద బీఫార్మసీ విద్యార్థిని మైథిలి ప్రియ దారుణ హత్యకు గురైంది. ఇటీవల బీఫార్మసీ ఫైనల్ ఇయర్ పూర్తిచేసింది మైథిలిప్రియ. ఆమెతో మాట్లాడాలని స్నేహితుడు నిఖిల్ రూమ్‌కి పిలిచి, కత్తితో పొడిచి చంపేశాడు. అయితే, మైథిలిప్రియ ప్రేమకు నిరాకరించినందుకే నిందితుడు హతమార్చి ఉంటాడని పోలీసులు అనుమానాలు వ్యక్తం చేశారు. యువతిని హత్యచేసిన అనంతరం పోలీసు స్టేషన్‌లో నిందితుడు నిఖిల్ లొంగిపోయాడు. మైథిలిప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు జీజీహెచ్‌కి తరలించారు. మైథిలిప్రియ మృతితో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నిందితుడు నిఖిల్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతురాలి కుటుంబసభ్యులు, బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## వైసిపి సీనియర్ నేత తోపుదుర్తి భాస్కర్ రెడ్డి హఠాన్మరణం

**అనంతపురం,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

వైసీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి(70) మృతి చెందారు. ఆత్మకూరు మండలం తోపుదుర్తిలోని పొలంలో పనులు చేయిస్తుండగా ఈ సంఘటన చోటు- చేసుకుంది. ఫోన్‌లో మాట్లాడుతున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో కింద పడిపోయారు. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లి సీపీఆర్ చేసినా ఫలితం లేకపోయింది. భాస్కర్‌రెడ్డి సుదీర్ఘ కాలం కాంగ్రెస్ ఆత్మకూరు మండల ఎంపీపీగా పనిచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి సతీమణి తోపుదుర్తి కవిత జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి దంపతులు ఆ పార్టీలో చేరారు. భాస్కర్‌రెడ్డి మృతదేహాన్ని నగరంలోని రామచంద్రనగర్‌లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. భాస్కర్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపీ రంగయ్య, గంగుల భానుమతి, మధుసూదన్‌రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్‌రెడ్డికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## కుమ్రం భీమ్ జిల్లాలో విషాదం

కొమురంభీం,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్): వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని ఓ నీటిగుంతలో పడి తల్లి, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరీ(9), అదే శశిక(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో నీటి కోసం ముగ్గురు పిల్లలు కుంటలో దిగారు. కుంటలో లోతు ఎక్కువగా ఉండటంతో.. చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన మహిళ చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో నలుగురు నీటిగుంతలోనే చిక్కుకుని మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు- పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# ఇమ్యూనైజేషన్ అవగాహన పిల్లల ఆరోగ్యానికి భరోసా





**డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్**
**రంగసాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రంగసాయిపేట పరిధిలోని అంగన్వాడి సెంటర్ మాలవాడ మరియు ప్రభుత్వ ఉర్సు ఆస్పత్రిలో జరుగుతున్న ఇమ్యూనైజేషన్ సెషన్ల పర్యవేక్షణతో పాటు ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.

**వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత..**

అవగాహనలో భాగంగా ఆయన మాట్లాడుతూ... క్షయ, పోలియో, కామెర్లు, కంటసర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, మెదడు వాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా, జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, నీళ్ల విరోచనాలు వంటి తీవ్రమైన వ్యాధులను ఇమ్యూనైజేషన్ ద్వారా నివారించవచ్చు అని వివరించారు. జననం నుండి 16 ఏళ్ల వయస్సు వరకు పిల్లలకు ప్రతి దశలో అవసరమైన టీకాలు వేయించుకోవాలని సూచించారు.

**తల్లిదండ్రులకు సూచనలు..**

పిల్లల భవిష్యత్తు ఆరోగ్యాన్ని కాపాడడానికి వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా వేయించాలి. సీజనల్ వ్యాధులు (తీవ్ర విరేచనాలు, వాంతులు, బంక విరోచనాలు, జ్వరాలు) రాకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కలుషితం కాని ఆహారం, నీరు మాత్రమే వాడాలని, లక్షణాలు గమనించిన వెంటనే ఆరోగ్య కార్యకర్తలు/ఆశా వర్కర్లను సంప్రదించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు తగిన చికిత్స తీసుకోవాలని కోరారు.

**గర్భిణీ స్త్రీలకు పలుసూచనలు..**

తగిన పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హీమోగ్లోబిన్ స్థాయి పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని, అవసరమైతే వైద్యుల సలహా మేరకు చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతీక్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్, హెడ్ నర్స్ భాగ్యలక్ష్మి, కమ్యూనిటీ ఆర్గనైజర్ సుజాత, ఆరోగ్య కార్యకర్తలు శారద, భాగ్యలక్ష్మి, విజయ, అంగన్వాడి కార్యకర్త జ్యోతిరాణి, ఆశా కార్యకర్తలు శారద, అనిత, సుమిత్ర అంగన్వాడి ఆయా మమత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ల పాలైన రైతులు

**యూరియా కోసం బీబీపేట్ రైతుల హాహాకారం..**
**పోలీస్ స్టేషన్లోనే టోకెన్ల పంపిణీ**

**కామారెడ్డి జిల్లా జై భీమ్ న్యూస్**

బీబీపేట్ మండల కేంద్రం రైతుల కష్టాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. యూరియా కోసం కిలోమీటర్ల దూరం నడిచి, బండ్లపై, ఆటోలు ఎక్కి సొసైటీ వద్దకు తరలివచ్చిన వందలాది మంది రైతులు చివరకు పోలీస్ స్టేషన్లలో కూర్చునే పరిస్థితి ఎదుర్కొన్నారు.

**సొసైటీ సిబ్బంది చేతులెత్తేసిన వైనం..**

బీబీపేట్ సొసైటీలో ఈరోజు కేవలం 600 బస్తాల యూరియా మాత్రమే చేరింది. మండలంలో ఉన్న వేలాది మంది రైతులకు సరిపోని ఈ పరిమితి కారణంగా, ఎవరికి ఇవ్వాలి, ఎవరిని తిరస్కరించాలి అన్న సమస్యతో సొసైటీ సిబ్బంది చేతులెత్తేశారు. ఫలితంగా, పోలీసుల సహకారంతో రైతులను స్టేషన్‌కు తరలించి అక్కడే టోకెన్లను పంపిణీ చేశారు.

**రైతులు.. పోలీసులు మధ్య వాగ్వాదం..**



యూరియా కోసం గజిబిజిగా కూర్చున్న రైతులు సొసైటీ నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. “మాకు పంటలు వాడిపోతున్నాయి, ఎరువులు ఎప్పుడు వస్తాయి?” అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.

**రైతుల ఆవేదన..**

పంటలు వాడిపోకుండా కాపాడుకోవాలని రోజంతా ఎదురుచూస్తాం. సొసైటీలో ఎరువు లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో కూర్చుని టోకెన్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఇది మాకు అవమానం” ఒక రైతు ఆవేదన. డిమాండ్‌కు సరిపోని సరఫరా రైతులను విసిగిస్తోంది. అధికారులు, సొసైటీ సిబ్బంది సరైన సమన్వయం లేకపోవడంతో రైతులు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది.

# యూరియా కొరతతో రైతు ఆత్మహత్య యత్నం

**మహబూబాబాద్‌లో కలకలం**



**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

కొత్తగూడ మండల కేంద్రంలోని బూరుగుగుంపు గ్రామానికి చెందిన మల్లెల నర్సయ్య అనే రైతు యూరియా అందుబాటులో లేక పంట నష్టం జరిగిందన్న ఆవేదనతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. సమయానికి కుటుంబ సభ్యులు గుర్తించి, 108 అంబులెన్స్ ద్వారా అతడిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం నర్సయ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

**రైతు ఆవేదన...**

పంటకు అవసరమైన యూరియా లభించకపోవడంతో పంట ఎండిపోతోంది. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి అని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రాంతంలో ఉద్రిక్తత..**

ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రైతు సంఘాలు యూరియా సరఫరాలో లోపాలు, అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే యూరియా సరఫరా సజావుగా జరిగేలా చూడాలని, రైతులకు మానసిక స్థైర్యం కలిగించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై అధికారులు, ప్రభుత్వం పెద్దలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి మరీ...

# ఘనంగా విద్యార్థి క్యాబినెట్ ప్రతిష్టాపన

**శ్రీ చైతన్య స్కూల్ మహబూబాబాద్‌లో ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో ప్రధాన అతిథి - మాజీ ఎంపీ, బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత**
**విశిష్ట అతిథులు - చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్**




**మహబూబాబాద్ జిల్లా జి భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్ లో జరిగిన ఇన్వెస్టిచర్ కార్యక్రమంలో, పాఠశాల ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థి నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ ఎంపీ మాలోతు కవిత విద్యార్థులకు బ్యాడ్జిలను అందించి పదవులు బాధ్యతగా చేపట్టాలని సూచించారు. గెలిచిన విద్యార్థి నాయకులు క్రమశిక్షణతో చదువుల్లో, ఆటల్లో రాణించాలి. నాలుగు హౌస్‌ల విద్యార్థులు స్నేహపూర్వక పోటీతో ముందుకు సాగాలి. నేను కూడా శ్రీ చైతన్య ఇంటర్‌లో చదివాను. మహబూబాబాద్‌లో నాణ్యమైన విద్యా సేవలు అందిస్తున్న మేనేజ్‌మెంట్‌కి కృతజ్ఞతలు” అని తెలిపారు.

**పదవులు స్వీకరించిన విద్యార్థులు..**

హెడ్ బాయ్ - దిలీప్ కుమార్, హెడ్ గర్ల్ - నసీమా, స్పోర్ట్స్ కెప్టెన్ - కార్తీక్ నాయక్, సీసీఎ కెప్టెన్ - బిందుప్రియ, డిప్యూటీ హెడ్ బాయ్ - శ్రీతన్, డిప్యూటీ హెడ్ గర్ల్ - అక్షర, హౌస్ కెప్టెన్సీ మొగల్స్ - హేమంత్ (కెప్టెన్), నిహారిక (వైస్ కెప్టెన్), సీజర్స్ - సాయి వర్షిత్ (కెప్టెన్), తులసి ప్రియ (వైస్ కెప్టెన్), కింగ్స్ - వర్షిత్ మౌర్య (కెప్టెన్), సహస్ర చౌహాన్ (వైస్ కెప్టెన్), పారోస్ - తనీష్ (కెప్టెన్), శ్రీకృతి (వైస్ కెప్టెన్), ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, స్టేట్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్లు కృష్ణారావు, పార్వతి గౌతమి, జోనల్ పి.ఈ.టి. నాగరాజు, పాఠశాల సిబ్బంది ప్రిన్సిపాల్ షేక్ మదార్, డీన్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఇన్‌ఛార్జిలు షహనాజ్, ప్రవల్లిక, ఏవో సుధాకర్, పి.ఈ.టిలు యాకయ్య, రాకేష్ కుమారస్వామి తదితరులు హాజరై విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బలం

**జోస్ అలుకాస్ సి.ఎస్.ఆర్ ద్వారా పాఠశాలల్లో డిజిటలైజేషన్‌కు రూ.12 లక్షల మద్దతు**




**జై భీమ్ న్యూస్, హన్మకొండ జిల్లా**

కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) పథకం కింద సమాజ సేవలో భాగంగా జోస్ అలుకాస్ బంగారు నగల దుకాణం మరోసారి అభినందనీయమైన ముందడుగు వేసింది. శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలకు మొత్తం రూ.12 లక్షల విలువైన కంప్యూటర్లు, డిజిటల్ పరికరాలు మరియు ఇతర అవసరమైన వస్తువులను హనుమకొండ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజం నుండి పొందిన ఆదాయంలో కొంత భాగాన్ని విద్యా అభివృద్ధికి వెచ్చించడం కార్పొరేట్ సంస్థల గొప్ప మనసుకు నిదర్శనం. పేద విద్యార్థులకు డిజిటల్ విద్యా సదుపాయాలు కల్పించడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయి. జోస్ అలుకాస్ సమాజ పట్ల తన నిబద్ధతను మరోసారి చాటింది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోస్ అలుకాస్ హనుమకొండ మేనేజర్ టి. స్మితీష్, అసిస్టెంట్ మేనేజర్ గిరీష్, అకౌంట్స్ మేనేజర్ సుధీష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూలై వాడ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ బాలికల పాఠశాల, లష్కర్ బజార్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రైల్వే గేట్ కిలా వరంగల్, ప్రభుత్వ ప్రాథమిక బాలుర పాఠశాల, కాజీపేట, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, కాజీపేట జాగీర్, మండల ప్రజా పరిషత్ పాఠశాల, వేలేరు, ఈ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాశీబుగ్గలో కొత్త పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి శంకుస్థాపన

**మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా శిలాఫలక ఆవిష్కరణ**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాశీబుగ్గను ఇప్పటివరకు ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఇకపై ప్రభుత్వ సొంత భవనంలో సకల వసతులతో ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో కొత్త భవనం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ మరియు అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ శనివారం శిలాఫలక ఆవిష్కరణ చేసి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవన నిర్మాణం పూర్తయిన తర్వాత కాశీబుగ్గ ప్రజలకు అన్ని వసతులతో కూడిన ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇది ప్రజారోగ్యాన్ని బలోపేతం చేసే మరో మైలురాయి అవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు, స్థానిక కార్పొరేటర్ ఓని భాస్కర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చారిత్రక వైభవం కలిగిన శ్రీ భద్రకాళి దేవస్థానంను శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన జస్టిస్ ని ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు మంగళవాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జస్టిస్ కె. లక్ష్మణ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు మహదాశీర్వచనం చేసి, అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి, ప్రసాదములు అందజేశారు. హాజరైన వారు హనుమకొండ జిల్లా న్యాయమూర్తి పట్టాభి రామారావు, వరంగల్ జిల్లా న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయవర్గానికి చెందిన పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వేయి స్తంభాల ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

**మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టకు అనుమతి**
**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య విజ్ఞప్తి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

22 సెప్టెంబర్ నుండి 02 అక్టోబర్ వరకు శ్రీ రుద్రేశ్వర స్వామి వెయ్యి స్తంభాల ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం, ఆలయ ప్రాంగణంలోని మారేడు చెట్టు కింద దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పురావస్తు శాఖ అధికారులను కోరారు.

**ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తులు**

**ఆలయ ప్రాంగణంలో దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట**

**భక్తుల సౌకర్యం కోసం దర్శనాల సమయాన్ని రాత్రి 9 గంటల వరకు పొడిగింపు**

**పురావస్తు శాఖ స్పందన**

ఎంపీ విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన పురావస్తు శాఖ అధికారులు, ఈ ఏడాది ముందుగానే అనుమతులు మంజూరు చేశారు. దీంతో భక్తులు సౌకర్యంగా అమ్మవారిని దర్శించుకునే అవకాశం లభిస్తుంది. ఉత్సవాల సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనగలరు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు వేయి స్తంభాల ఆలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు దర్శించుకుంటారు. ఈసారి ఏర్పాట్లతో భక్తులకు మరింత సౌకర్యం కలగనుంది.



# లా విద్యార్థుల ధర్నా తాత్కాలిక విరమణ

**రిజిస్ట్రార్ హామీతో ఏకీభవించిన విద్యార్థులు**
**లా కళాశాలను కేయూ లోనికి మార్చాలని డిమాండ్**
**బార్ కౌన్సిల్ ఫీజును ఎత్తివేయాలి**
**విద్యార్థులపై దక్ష సాధింపు చర్యలు మానుకోవాలి**
**విద్యార్థినిలకు తక్షణమే హాస్టల్ కేటాయిస్తాం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం**
**లా కాలేజీ విద్యార్థులకు రిజిస్ట్రార్ హామీతో సమ్మె తాత్కాలిక విరమణ..!**
**సమస్యలు పరిష్కరించకుంటే కొనసాగిస్తాం !!**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయం నాయ కళాశాలలో ఐదు సంవత్సరాల లా కోర్సును రెగ్యులరైజ్ చేయాలని న్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 12/9/25 న ఉదయం 11 గంటల నుండి మొదటి గేటు నుండి ర్యాలీగా వెళ్లి పరిపాలన భవనం వద్ద బైఠాయించారు ఉదయం 12 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు విశ్వవిద్యాలయం పరిపాలన భవనం వద్ద విద్యార్థులు బైఠాయించి తో ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య కట్ల రాజేందర్ హాస్టల్స్ డైరెక్టర్ ఎల్ పి రాజ్ కుమార్ యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుదర్శన్ యూనివర్సిటీ పోలీసు అధికారుల సమక్షంలో రిజిస్ట్రార్ ని కల్పిస్తామన్న హామీతో నిరంతరాయ 10 గంటల ధర్నా తాత్కాలికంగా విరమించారు నేడు13/9/25 న ఉదయం నుండి యధావిధిగా విద్యార్థులు బెటాయించడంతో మధ్యాహ్నం ఒంటిగంటకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రామచంద్రం యూనివర్సిటీ అధికారులతో సహా విచ్చేసి విద్యార్థులన సమస్యలను విన్నారు విద్యార్థులు సమస్యల పరిష్కారంపై హామీ కోరారు ఎప్పటి వరకు సమస్యలు పరిష్కారం అవుతాయో ఖచ్చితంగా తేదీని సమాచారాన్ని ఇస్తే మాత్రమే నిరసనను విరమిస్తామని మొదటి దఫా చర్చలు విఫలమవడంతో విద్యార్థులు మళ్ళీ పరిపాలన భవనం వద్ద రెండు గంటలపాటు బైఠాయించడంతో రిజిస్ట్రార్ఆచార్య రామచంద్రం జోక్యం చేసుకొని మొదటి సంవత్సరం గర్ల్స్ కు హాస్టల్ వసతి కల్పిస్తామని అలాగే పరీక్షలకు సెల్ఫ్ సెంటర్ ఇప్పిస్తామని యూనివర్సిటీ నుండి సుబేదారిలోని న్యాయ కళాశాల వరకు బస్సును కల్పిస్తామని యూనివర్సిటీ విద్యార్థుల నుండి వసూలు చేస్తున్న బార్ కౌన్సిల్ ఫీజులు విద్యార్థుల నుండి వసూలు చేయమని హామీ ఇచ్చారుకళాశాలలో ఇంకా అనేక సమస్యల గురించి అడగగా విసీ లేనందున ఇసమస్యలపై స్పష్టత రాలేదు వారు వచ్చిన వెంటనే మీతో చర్చలు జరిపి న్యాయ కలశాలలో ఉన్న పెండింగ్ సమస్యలను బాయ్స్ కి హాస్టల్ వసతి, ఐదు సంవత్సరాల లా కోర్సును రెగ్యులరైజ్ చేయడం కళాశాలకు నూత భావం రెగ్యులర్ ఫ్యాకల్టీ ఇతర ఇతర డిమాండ్ల పై రెండవ దఫా చర్చలు జరగ వలసింది ఉంది ఈ కార్యక్రమంలో స్టాలిన్ రాకేష్ రెడ్డి సంధ్య కావ్య అశ్విత ప్రవళిక సింధు లీన వైష్ణవి అరుణ్ సందీప్ అట్ల రాజు పవన్ కార్తీక్ యోగేష్ దుర్గేష్ శ్వేతాంజలీన తేజస్వి ఏక్తా జాదవ్ రాజిని నవిత ప్రభలిక సుష్మిత భవాని సాయి కీర్తన జీతన్ సాయి ప్రదీప్ శివాజీ గణేష్ వైష్ణవి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ సమీక్షా సమావేశం

**టీబీ ముక్త భారత్, సీజనల్ వ్యాధుల నియంత్రణపై చర్చ**





**హన్మకొండ జిల్లా జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య అధ్యక్షతన శనివారం ఐడోసీ కార్యాలయం, హనుమకొండలో జిల్లా వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యాధికారులు, టీబీ నోడల్ పర్సన్స్, హెల్త్ అసిస్టెంట్లు (మేల్, ఫీమేల్)తో సమీక్షా సమావేశం నిర్వహించారు. స్వస్థ నారి స్వాశక్త్ పరివార్ అభియాన్ ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, అన్ని ఆరోగ్య కేంద్రాలు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. శిబిరాల సమయంలో మహిళలను పరీక్షలకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని సూచించారు. స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని, వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని కోరారు. డెంగ్యూ పాజిటివ్ ప్రాంతాలలో లార్వా నియంత్రణ, ఫీవర్ సర్వే తప్పనిసరిగా నిర్వహించాలని తెలిపారు. టీబీ ముక్త భారత్ అభియాన్లో 8 రిస్క్ గ్రూపుల వారిని స్క్రీనింగ్ చేసి, ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.

**అధికారుల సూచనలు..**

డాక్టర్ టి. మదన్మోహన్రావు (జిల్లా అదనపు వైద్యాధికారి) డెంగ్యూ నివారణకు డ్రై డే కార్యక్రమం ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించాలి. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి. డాక్టర్ కె. హిమ్బిందు (జిల్లా టిబి నియంత్రణ అధికారి) వల్నరబుల్ గ్రూపులకు టీబీ స్క్రీనింగ్, ఎక్స్‌రే పరీక్షలు తప్పనిసరిగా చేయాలి. ఫలితాలను నిశ్చయ్ పోర్టల్లో అప్‌లోడ్ చేయాలి. టీబీ రోగులకు పోషణ్ కిట్లు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు, డెమో వి. అశోక్ రెడ్డి, ఎంపీహెచ్వోలు, సబ్ యూనిట్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు (మేల్, ఫీమేల్) తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రీడలధికారి అశోక్‌కు అభినందన



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మలేషియాలో జరిగే అంతర్జాతీయ సెమినార్ కు హాజరుకానున్న హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను హనుమకొండ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి శనివారం అభినందించారు. హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డివై ఎస్ఓ ను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశోక్ కుమార్ అంతర్జాతీయ సెమినార్ పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో హనుమకొండకు పేరు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, హనుమకొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హసన్పర్తి జోన్ కబడ్డీ సెలక్షన్స్ విజయవంతం



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హసన్పర్తి జోన్ కబడ్డీ సెలక్షన్స్ కాకతీయ యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో విజయవంతంగా జరిగాయి. జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి ఆదేశాల మేరకు బాల%-%బాలికల విభాగాల సెలక్షన్స్ పూర్తి చేయబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా రైతు బంధు సమితి మాజీ కన్వీనర్ సంగాల విక్టరీబాబు మాట్లాడుతూ %-% క్రీడాకారులు దృఢసంకల్పంతో ఆటలో నిబద్ధత కనబరిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించగలరు. కబడ్డీ లాంటి ఆటలు క్రమశిక్షణ, బలమైన జట్టు భావన, కఠిన శ్రమకు ప్రతీకలు. మీ ఆటతీరు భవిష్యత్తులో మీ స్థాయిని నిర్ణయిస్తుంది అని సూచించారు. సెలక్షన్స్‌లో ముఖ్య అతిథులుగా సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు చెట్లపల్లి లింగమూర్తి, పీటీఐ దయాకర్, సంగాల రాజు హెూంగార్డ్, హాసన్ పర్తి జోన్ అధ్యక్షుడు గడ్డం రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. శనివారం సెలెక్ట్ అయిన క్రీడాకారులు ఆదివారం ఉదయం 8 గంటలకు భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ %-%మాణిక్యపురం గ్రామపంచాయతీ గ్రౌండ్స్‌లో జరగబోయే జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్ టోర్నమెంట్‌లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.

## వనదుర్గ ఆలయానికి వరదపోటు

మెదక్,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్): జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు

# రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ కె. లక్ష్మణ్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించి స్వాగతం పలికారు. హనుమకొండలోని ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ హైదరాబాద్ నుండి హనుమకొండ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దకు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ తో జిల్లా కలెక్టర్ తో పాటు హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ పట్టాభి రామారావు, జస్టిస్ నిర్మలా గీతాంబ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం: హరీష్ రావు

హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షలపై హైకోర్టు తీర్పును సుప్రీంలో సవాల్ చేయాలనుకోవడం దుర్మార్గమని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పోస్టులకు మంత్రులు, అధికారులు రూ. లక్షలు లంచం అడిగారని చెబుతున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. గ్రూప్-1 పోస్టులకు రూ. లక్షల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు- అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. నిరుద్యోగుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని, అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హరీష్ రావు హామీ ఇచ్చారు.

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**వరంగల్ జిల్లాలో 10 బెంచీల్లో 5,938 కేసుల పరిష్కారం**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో మొత్తం 10 బెంచీలు (వరంగల్‌లో 8, నర్సంపేటలో 2) ఏర్పాటు చేసి 5,938 పెండింగ్ కేసులు పరిష్కరించబడ్డాయి.సివిల్ కేసులు - 26 యమ్.వి.ఓ.పి. కేసులు 24 (మొత్తం రూ. 2,15,44,176/-) క్రిమినల్ కేసులు - 5,912 బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు 76,720 (మొత్తం రూ. 2,28,82,709/-) ఈ సందర్భంగా వినూత్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు డేవిడ్ రాజ్ కుమార్ సుమారు 300 పులిహోర ప్యాకెట్లు కక్షిదారులకు అందజేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు జయశ్రీ, రమాదేవి తదితరులు కూడా పాల్గొన్నారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన అందరికీ వరంగల్, హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తులు న్యాయసేవాధికార సంస్థ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పింగిళి కళాశాలలో 15, 16 తేదీలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్

**కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ వడ్డేపల్లిలోని కళాశాలలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ, బి బి ఏ రిటైల్ ఆపరేషన్స్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ కోసం ఈనె 15 ,16 తేదీలలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించబడుతుందని కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కు వచ్చే విద్యార్థులు సంబంధిత సర్టిఫికెట్లు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టిసి) టెన్త్ మేమో, ఇంటర్మీడియట్ మేమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్లు ఏడవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీని కూడా వెంట తీసుకొని రావాలని, అదేవిధంగా స్పాట్ అడ్మిషన్ పొందిన విద్యార్థులు వెనువెంటనే సంబంధిత కోర్సు ఫీజును చెల్లించాలన్నారు. పింగిళి కళాశాలలో అన్ని వసతులతో పాటు అధిక విద్యా అర్హతలు, అనుభవం గల అధ్యాపకులు కళాశాలలో ఉన్నందున స్పాట్ అడ్మిషన్ కళాశాలలో పొందగలరు.స్పాట్ అడ్మిషన్ లో సీటు పొందిన విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ అవకాశం ఉండదని పేర్కొన్నారు. ఉదయం 9.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించబడుతుందన్నారు.

## తిరుపతి విమానాశ్రయంలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కి స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**జై భీమ్ న్యూస్ తిరుపతి**

రేపు తిరుపతిలో జరగనున్న మహిళా సాధికారత సాధన మొదటి జాతీయ సదస్సు కు ముఖ్యఅతిధిగా హాజరైన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కి తిరుపతి విమానాశ్రయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ డాక్టర్ కడియం కావ్య స్వాగతం పలికారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 300 మంది ఎం.పీలు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల సాధికారత, సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ రంగాల్లో వారి చురుకైన పాత్రను మరింతగా వెలుగులోకి తీసుకురావడం జరుగుతుందని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. మహిళల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకునే ఈ కార్యక్రమం సమాజానికి గొప్ప మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల హక్కులు, స్వతంత్రత, సమాన అవకాశాలు, సమగ్ర అభివృద్ధిపై చర్చలు జరగనున్నాయని ఎం.పీ తెలియజేశారు.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

**బిజెపి అద్యక్షుడు రామ్ డిమాండ్**

**హైదరాబాద్,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

యుపిఎస్సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాడుబడ్డ పాఠశాలలో మత్తుపదార్థాల తయారీ

హైదరాబాద్,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్): మత్తు పదార్థాల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు- చేసిన ఈగల్ టీమ్ మరో భారీ మత్తు పదార్థాల రాకెట్ గుట్టును రట్టు చేసింది. హైదరాబాద్లోని బోయిన్పల్లిలో మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై దాడి చేసింది. పాత పాఠశాల భవనంలో ఆల్ఫాజోలం అనే మత్తు పదార్థాన్ని తయారు చేస్తున్న ముఠాను ఈగల్ టీమ్ పట్టుకుంది. మత్తు మందు తరలిస్తుండగా.. నలుగురు సభ్యులతో కూడిన ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. పాఠశాల నుంచే వీరంతా దందా కొనసాగిస్తు న్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో రూ.కోటి విలువైన 7 కిలోల అల్ఫాజోలం, అల్ఫాజోలం తయారు చేసే యంత్రాలు, ముడి సరకును స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు- రూ.20 లక్షల నగదు, కల్లులో కలిపే పౌడర్ని కూడా సీజ్ చేశారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పర్యటనలు వేగం

**హసన్ పర్తి మండలంలో బిజెపి నేతల పర్యటన**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హసన్ పర్తి మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిజెపి నాయకులు పలు గ్రామాలను పర్యటించారు. మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో మడిపల్లి, అనంతసాగర్, జయగిరి గ్రామాలను శనివారం పర్యటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు, మండల ప్రభరి బన్న ప్రభాకర్ హాజరై, స్థానికంగా ఎంపీటీసీ ఆశావాహుల పేర్లను సేకరించారు. అనంతరం, మడిపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు జనగణ రమేష్ గాయపడడంతో, ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్ల పెల్లి కుమారస్వామి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ ప్రభార్లు చకిలం రాజేశ్వరరావు, దాది మధుసూదన్, ప్రధాన కార్యదర్శులు కోయడ రాజు, చల్ పూరి శంకర్, ఉపాధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు ఉమాదేవి, ఇతర బిజెపి నాయకులు బొల్లం రంజిత్, ముద్రవేణి రాజు, బుర్ర రాజేష్, శివకృష్ణ, యాటకాల రమేష్, సర్వేష్, బత్తిని సుమన్, కే. సునీల్, బి. రాజ్ కుమార్, ఎన్. శివకుమార్, కే. సురేష్, జే. విద్యా గోపాల్, బి. సతీష్, శంకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గ సమగ్ర అభివృద్దే ధ్యేయం





**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖా మంత్రి కొండ సురేఖ**

**తూర్పు నియోజకవర్గంలో రూ.3 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్ తూర్పు నియోజకవర్గం సమగ్ర అభివృద్దే ధ్యేయమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ శాఖా మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు డివిజన్లలో రూ.3 కోట్ల తో చేపట్టే పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ముందుగా వరంగల్ తూర్పులోని జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 21వ డివిజన్ ఎల్.బి నగర్ లో 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్స్ పనులకు, కాశిబుగ్గ లో రూ.150 లక్షలతో నిర్మించే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి, రూ 50 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు, 26వ డివిజన్ గిర్మాజీపేట లో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్లు, డ్రైన్స్ పనులకు మంత్రి కొండా సురేఖ శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్లు మహ్మద్ ఫురా?న్, ఓని స్వర్ణలత భాస్కర్, బాల్నే సురేష్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబ శివరావు, తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్ , బల్దియా ఈఈ సంతోష్ బాబు, సంబంధిత శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ల్యాండ్ సెటిల్మెంట్లో తేడాలు

**రియల్టర్ శ్రీకాంత్ రెడ్డి హత్యపై పోలీసులు**

**హైదరాబాద్,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

కుషాయిగూడ రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు వస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన విషయాలను కుషాయిగూడ పోలీసులు శనివారం మీడియాకు వెల్లడించారు. వ్యాపారి శ్రీకాంత్ రెడ్డి రియల్ ఎస్టేట్, ఫైనాన్స్ వ్యాపారం చేస్తున్నాడు. శాంతినగర్, లాలాపేట్ ప్రాంతాల్లో ఆయన వ్యాపారం చేస్తున్నాడు. అయితే, లాలాపేట్కు చెందిన డానియల్, ధన్రాజ్లను బౌన్సర్లుగా పెట్టుకున్నాడు . వీరిద్దరిపైనా లాలాపేట్ పోలీస్స్టేషన్లో రౌడీషీట్లు- ఉన్నాయి. భోగారంలో ఓ భూమి విషయంపై శ్రీకాంత్ రెడ్డి డీల్ చేస్తున్నాడు. అందులో సహాయం చేసినందుకు డానియల్, ధన్రాజ్కు ఒక్కొక్కరికి రూ. కోటి ఇస్తానని ఆయన హామీ ఇచ్చాడు. కానీ డబ్బు ఇవ్వకుండా జాప్యం చేశాడు శ్రీకాంత్ రెడ్డి. ఆయనను తొలగించి ల్యాండ్ సెటిల్మెంట్ను చేసి డబ్బులు తామే తీసుకోవాలని నిందితులు ప్లాన్ చేశారు. గతంలో ధనరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో పనిలో నుంచి తీసేశాడు శ్రీకాంత్ రెడ్డి. అయితే, మళ్లీ తిరిగి కొద్దిరోజుల క్రితమే ధనరాజును పనిలో చేర్చుకున్నాడు శ్రీకాంత్ రెడ్డి. వ్యక్తిగత గొడవలు, ల్యాండ్ సెటిల్మెంట్ విషయంలో కక్ష పెంచుకున్నాడు ధనరాజ్. ఈ క్రమంలోనే శ్రీకాంత్ రెడ్డిని నిందితులు హత్య చేసినట్లు కుషాయిగూడ పోలీసులు అనుమానిస్తున్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

**కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్**

**హైదరాబాద్,సెప్టెంబర్13(జై భీమ్ న్యూస్):**

ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు. ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## యూరియా కోసం రైతుల పోరాటం

**బీబీపేటలో పోలీస్ స్టేషన్లో టోకెన్ల పంపిణీ**

**కామారెడ్డి,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్):**

కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టోకెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు- స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మణిపూర్లో ఇప్పడా పర్యటించేది

**మోడీ పర్యటనపై ప్రియాంక పెదవివిరుపు**

వయనాడ్,సెప్టెంబరు13 (జై భీమ్ న్యూస్): జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది.

# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి. ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శు భ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణనలు.


## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %డ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.




## అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

జై భీమ్ POWER OF PEOPLE

# రెండో బేబీ కోసం ప్లాన్ చేస్తున్నాం

**రామ్‌చరణ్- ఉపాసన దంపతులు వెల్లడి**

టాలీవుడ్‌లో రామ్‌చరణ్-ఉపాసన దంపతులు ఎప్పుడూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంటారు. మొదట్లో ఉపాసన పై విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ ఏడాది వీరిద్దరూ మెగా అభిమానులకు శుభవార్త అందించారు. పెళ్ళైన 11 ఏళ్ల తర్వాత ఉపాసన తల్లిగా మారారు. వీరికి పాప పుట్టగా, ఆ చిన్నారికి క్లీంకారా అని పేరు పెట్టారు. పాప పుట్టిన తర్వాత మెగా కుటుంబంలో ఆనందం అంబరాన్ని తాకింది. అయితే ఇప్పటి వరకు ఆ చిన్నారిని ప్రపంచానికి చూపించలేదు. అందుకే అభిమానులు కూడా ఆమెను చూడడానికి ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఉపాసన మాట్లాడుతూ.. రెండో సంతానం పై స్పందించారు.. మొదటి బిడ్డ విషయంలో ఆలస్యం చేశాం. నేను పదేళ్ల తర్వాత తల్లిని అయ్యాను. ఆ సమయంలో విమర్శలు, ఒత్తిడి ఎదురైనా పట్టించుకోలేదు. కానీ రెండో బిడ్డ విషయంలో అలాంటి తప్పు చేయదలచుకోవడం లేదు. సెకండ్ చైల్డ్ కోసం నేను సిద్ధంగా ఉన్నాను అని చెప్పింది. అంతే కాదు రామ్‌చరణ్-ఉపాసన దంపతులు కుటుంబ విషయాలతో పాటు- వ్యాపార రంగంలో కూడా ముందుకు సాగుతున్నారు. నిర్మాతగా ఇప్పటికే విజయాలు అందుకున్న రామ్‌చరణ్, ఇప్పుడు థియేటర్ బిజినెస్లోకి అడుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ మల్టీప్లెక్స్‌ను నిర్మించే ప్రాజెక్ట్‌కు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ మల్టీప్లెక్స్ నిర్వహణ బాధ్యతలను ఉపాసన తీసుకోబోతున్నట్లు- తెలుస్తోంది. అపోలో గ్రూప్‌తో కలిసి పలు విజయవంతమైన వ్యాపారాలు నడిపిన అనుభవం ఉన్నందున, ఈ ప్రాజెక్టు కూడా ఆమె చేతుల్లో విజయవంతమవుతుందని భావిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఈ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు- సమాచారం. మొత్తానికి మెగా అభిమానులకు ఇది నిజంగా గుడ్ న్యూస్.




# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్

ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా, కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతున్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.



# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు



**హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు**

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ-వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్ఎఫ్ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.

# మిరాయ్ విజయంతో మనోజ్ ఆనందం




**తల్లి ఆశీర్వాదం తీసుకుని సెటబ్రేషన్స్**

తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మిరాయ్' సినిమా విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సక్సెస్‌ను కుటుంబం, స్నేహితులతో కలిసి మనోజ్ పండగ చేసుకున్నారు. తన తల్లి పాదాలకు నమస్కారం చేసి ఎమోషనల్ అయ్యారు. ఈ విజయం చూసి ఆమె భావోద్వేగానికి గురయ్యారని.. అందరికంటే గర్వంగా ఫీలయ్యారని మనోజ్ వీడియో షేర్ చేశారు. తనను ఆదరించిన అభిమానులకు ధన్యవాదాలు చెప్పారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో కనిపించిన ఈ చిత్రబృందం సక్సెస్ మీట్ నిర్వహించింది. అందులో మనోజ్ మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. తనను నమ్మిన దర్శక నిర్మాతలకు రుణపడి ఉంటానన్నారు. ఈరోజు ఎంతో ఆనందంగా ఉంది. 12 ఏళ్ల తర్వాత సక్సెస్‌తో నా ఫోన్ మోగుతూనే ఉంది. అభినందనలు వస్తున్నప్పటికీ నాకు ఇదంతా కలలా ఉంది. ఈ కథలో నన్ను భాగం చేసినందుకు కార్తిక్‌కు జన్మంతా రుణపడి ఉంటాను. ఇంతకుముందు నేను ఎక్కడికి వెళ్లినా 'అన్నా సినిమా ఎప్పుడు తీస్తావు. కమ్‌బ్యాక్ ఎప్పుడు?' అని అందరూ అడిగేవారు. త్వరలోనే వస్తాను అని చెప్పేవాడిని. వాళ్లతో బయటకు ధైర్యంగా మాట్లాడినా.. లోపల తెలియని భయం ఉండేది. చాలా సినిమాలు చివరి నిమిషంలో క్యాన్సిల్ అయ్యాయి. అలాంటి టైమ్‌లో కార్తిక్ నన్ను నమ్మడం నా అదృష్టం. మీరు నన్ను మాత్రమే నిలబెట్టలేదు.. నాతో పాటు నా కుటుంబాన్ని కూడా నిలబెట్టారని దర్శకుడు కార్తిక్‌కు మంచు మనోజ్ థాంక్స్ చెప్పారు. నిర్మాత కూడా ఎంతో ధైర్యంగా దీన్ని పూర్తిచేశారు. 'మనోజ్‌తో సినిమా వద్దు' అని ఆయనకు ఎంతోమంది చెప్పి ఉంటారు. అవేవీ వినకుండా విశ్వప్రసాద్ దీన్ని నిర్మించారు. 'మిరాయ్' వీఎఫ్ఎక్స్ టీమ్ తెలుగు సినిమా గర్వపడేలా చేసింది. ముఖ్యంగా ఒక విషయం చెప్పాలి. ప్రతి ఇంట్లో నుంచి మనోజ్ గెలవాలి అని కోరుకున్న వారందరికీ పేరుపేరునా పాదాభివందనం. నామీద నమ్మకం పెట్టుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు. ఇకపై వరుస సినిమాలు చేస్తూ మీ అందరినీ అలరిస్తాను అని మనోజ్ తెలిపారు. ఇక మిరాయ్‌లో మహావీర్ లామా పాత్రలో మనోజ్ అందరినీ ఆకట్టుకుంటున్నారు.

# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

**చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం**

యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ.7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు.'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

